## పిఎం జన్మన్ ఇళ్ల నిర్మాణాలు మార్చి 31లోపు పూర్తి చేయండి: కలెక్టర్ రాజకుమారి గణియా



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 04-జిల్లాలో పిఎం జన్మన్ కింద గిరిజన గూడాల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ? "మొత్తం 556 ఇళ్లలో ఇప్పటివరకు 18 మాత్రమే పూర్తయ్యాయి. గ్రౌండింగ్‌లో ఉన్న 281, ఇంకా ప్రారంభించని 257 ఇళ్లను తక్షణమే ప్రారంభించి మార్చి 31 నాటికి పూర్తి చేయాలి'' అని సూచించారు.కపిలేశ్వరం?జనాలగూడెం రహదారి (7.1 కిమీ) నిర్మాణాన్ని నాణ్యతతో డిసెంబరులోగా పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. గిరిజన గూడెల్లో మౌలిక సదుపాయాలు, త్రాగునీటి కనెక్షన్లు, సెల్ టవర్‌ల ఏర్పాటుకు తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదే విధంగా "ధర్తి ఆబా జంజాటియా గ్రామ ఉత్కర్ష్ అభియాన్" కింద కేటాయించిన ఇళ్లను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 1,779 ఆయుష్మాన్ భారత్ కార్డులను 15 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గ్యాస్ కనెక్షన్లు, నైపుణ్య కేంద్రాల ద్వారా ఉపాధి కల్పన, గిరిజన మహిళలకు చిన్నతరహా కార్యకలాపాలకు చేయూత అందించాలన్నారు.సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వెంకటశివ ప్రసాద్, హౌసింగ్ పీడీ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రకృతి వ్యవసాయ ధ్యేయం : కలెక్టర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 04-రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించి తమ పంటకు తామే ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్‌లో డి.పి.యం.యు ఆధ్వర్యంలో జరుగుతున్న టీ?ఐసీఆర్‌పీ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు మార్కెటింగ్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, పంట ఉత్పత్తి నుండి అమ్మకాల వరకు స్వయంనిర్ణయం చేసే స్థాయికి చేరుకోవాలని సూచించారు. జిల్లాలో ఒక లక్ష ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం, వ్యవసాయ శాఖలు సమన్వయంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం 50 వేల మంది రైతులు పాక్షికంగా, 6 వేల మంది పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు అని వివరించారు.మహిళా సంఘాల పాత్ర అత్యంత కీలకం అని కలెక్టర్ పేర్కొన్నారు. వారు గ్రామస్థాయిలో రైతులను ప్రేరేపించి, సహకార వ్యవస్థల ద్వారా పద్ధతుల అమలులో ముందుండాలని సూచించారు. ఇంటి వద్ద కిచెన్ గార్డెన్లు, అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలల్లో పెరటి తోటలు ఏర్పాటు చేసి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి టీ?ఐసీఆర్‌పీ ఒక ఆదర్శ రైతుగా ఎదిగి, ఇతరులను ప్రకృతి వ్యవసాయం వైపు మార్చేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పురుగు నివారణకు రసాయనాల బదులు కషాయాలు వాడాలని, యూరియా?డిఏపీ వినియోగాన్ని తగ్గించాలని, గట్లపై చెట్లు నాటి పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడాలని సూచించారు."ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరి చేత సాధ్యమే. రైతు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది" అని కలెక్టర్ రాజకుమారి గణియా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.సి. మద్దిలేటి, డిపిఎం శ్రీనివాసులు, ఏడిపిఎం అబ్దుల్ సలాం, జిల్లా ఎన్‌ఎఫ్‌ఏలు, డి.టి.టిలు, టీ?ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

## నేడు కోటీ దీపోత్సవం మహానంది క్షేత్రంలో వైభవం

### జ్వాలాతోరణ దర్శనం దివ్యమైన ఆధ్యాత్మిక ఘట్టం

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 04?పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా నేడు బుధవారం (నవంబర్ 05) సాయంత్రం 6.30 గంటలకు మహానంది క్షేత్రంలో జ్వాలా తోరణం మరియు కోటీ దీపోత్సవం కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తుల సమక్షంలో నిర్వహించబడతాయి .ప్రతి ఏడాది ఒక్కరోజే దర్శనమిచ్చే జ్వాలాతోరణ దర్శనం మహానంది క్షేత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.



ఈ దర్శనం ద్వారా భక్తులు అపమృత్యు, అకాలమృత్యు దోషాల నుండి విముక్తి పొంది, శాంతి, సంపదలతో జీవించగలరని పురాణాలు చెబుతున్నాయి.కోటీ దీపోత్సవంలో ప్రతి భక్తుడికి పాల్గొనే అవకాశం కల్పించారు. దంపతులు స్వయంగా దీపం వెలిగించి, కోటి దీప కాంతుల మధ్య పరమాత్మ అనుగ్రహం పొందాలని ఆలయ అధికారులు భక్తులను ఆహ్వానించారు.

## కుందూ నది బ్రిడ్జి సమీక్ష

### ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా చర్యలు:కమిషనర్ బి.శేషన్న

విభారె న్యూస్, నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 04:నందమూరి నగర్ రోడ్డులో ఉన్న కుందూ నది పాత, కొత్త వంతెనలను మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, ఆర్డీవో విశ్వనాథ్, ట్రాఫిక్ సీఐ మల్లికార్జున, తెలుగు గంగ డీఈ జ్యోతి, మున్సిపల్ ఇంజనీర్ గురప్పయాదవ్, డీఈ రసూల్, శానిటేషన్ సూపర్‌వైజర్ మురళీధర్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీనారాయణ తదితర అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ ?"పాత బ్రిడ్జిపై ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కొత్త బ్రిడ్జి పనులను వేగవంతం చేసి ప్రజల



వినియోగానికి త్వరగా అందుబాటులోకి తేవాలి" అని సూచించారు.ఆర్డీవో విశ్వనాథ్ మాట్లాడుతూ ?"విభాగాల మధ్య సమన్వయం అవసరం. కొత్త బ్రిడ్జి పనులు త్వరలో పూర్తి అవుతాయి. దీంతో పట్టణ వాహన రద్దీ తగ్గుతుంది" అని తెలిపారు.ట్రాఫిక్ సీఐ మల్లికార్జున మాట్లాడుతూ ?"కుందూ నది పాత వంతెన సిదిలావస్థలో ఉండటంతో భద్రతా కారణాల దృష్ట్యా రెండు చక్రాల వాహనాలు, ఆటోలు మాత్రమే అనుమతించబడతాయి. భారీవాహనాలు, స్కూల్ వాహనాలు ఈ వంతెనను వినియోగించకూడదు. అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం'' అని హెచ్చరించారు.స్థానికులు మాట్లాడుతూ ?"రోజూ పాత వంతెనపై భారీ ట్రాఫిక్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కొత్త బ్రిడ్జి పూర్తయితే మా ప్రయాణం సులభం అవుతుంది" అని అభిప్రాయపడ్డారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఏఎస్పి జావళి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 04 పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నంద్యాల సబ్‌డివిజన్ ఏఎస్పి ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామకృష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, నారాయణ స్వామి మరియు ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు జరిపారు.తరువాత ఆశీర్వ మంటపంలో ఏఎస్పి ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్‌కు శాలువా, పూలమాల, శేష వస్త్రాలతో ఘన




సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మిలిటరీ సుబ్బారెడ్డి, పురుషోత్తం మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.కార్తీక మాస మంగళవారం సందర్భంగా ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామున మహా రుద్రాభిషేకం, గంధాభిషేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు.దాతల సహకారంతో భక్తులకు దద్దోజనం ప్రసాదంగా అందించారు. భక్తులు స్వామివారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వసతి గృహాల్లో ఉన్న ప్రతి బాలికకు సరైన భద్రత, పోషకాహారం, మంచి విద్యను అందించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నవంబర్ 04 వసతి గృహాల్లో ఉన్న ప్రతి బాలికకు సరైన భద్రత, పోషకాహారం, మంచి విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కోడుమూరు మండలం లోని సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం, వెనుకబడిన తరగతుల ప్రభుత్వ బాలికల వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహాల్లో విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యా బోధన ఏ విధంగా చెబుతున్నారు?వారు చెప్పే పాఠాలు అర్థం అవుతున్నాయా?? భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా?భోజనం రుచిగా ఉంటుందా?యూనిఫాం ఇచ్చారా?అనే విషయాలను కలెక్టర్ కలెక్టర్



విద్యార్థులతో ఆరా తీశారు?? ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధిస్తున్నారని, భోజనం చాలా రుచిగా పెడుతున్నారని, యూనిఫాం లు ఇచ్చారని విద్యార్థులు కలెక్టర్ కి వివరించారు... విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదువుకొని వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారా ?? వారంలో ఎన్ని రోజులు చికెన్ , గుడ్డు పెడుతున్నారు?? పిల్లలు ఇష్టంగా ఏ స్నాక్స్ తింటారనే వివరాలను వంట గది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. మెనూ ప్రకారం చేసిన భోజనాన్ని కలెక్టర్ రుచి చేసి సంతృప్తి వ్యక్తం చేశారు... అనంతరం డైనింగ్, డార్మిటరీ లను తనిఖీ చేస్తున్న సమయంలో సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం వార్డెన్ పెచ్చులు ఊడిపోయాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు..మరమ్మతులకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## పంట నష్టపరిహారం, మద్దతు ధరల కోసం రైతు సంఘం ధర్నాలు

### ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి : రైతు సంఘం




విభారె న్యూస్ మా ప్రతినిధి నవంబర్ 04-నంద్యాల జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న పంట నష్టాలకు తక్షణ నష్టపరిహారం, పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మద్దతు ధరల అమలు కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాటం ప్రారంభించింది.జిల్లా అధ్యక్షుడు ఏ.రాజశేఖర్, కార్యదర్శి టి.రామచంద్రుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ? ఖరీఫ్ సీజన్‌లో అధిక వర్షాలు, మెంతు తుఫాన్ కారణంగా మొక్కజొన్న, వరి, మినుము, మిరప, ఉల్లి వంటి పంటలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు.ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, అంచనాలు మాత్రమే వేస్తూ రైతులకు ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని, చాలా గ్రామాల్లో ఎన్‌మరేషన్ జరగకపోవడం రైతులకు తీవ్ర అన్యాయం అవుతోందని విమర్శించారు.నవంబర్ 10న ఆత్మకూరు, 12న ఆళ్లగడ్డ, నందికొట్కూరు ఏడీఏ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.రైతులందరూ రాజకీయాలకతీతంగా పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## "ధ్యాన్ చంద్ జీవితం" పై వ్యాసరచన పోటీలు


### నాగ శ్వేత, యశస్విని రెడ్డి, కరిష్మా విజేతలు



-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 04:భారత హాకీ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని, నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో మంగళవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో "భారత హాకీ చరిత్ర – ధ్యాన్ చంద్ జీవితం" అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పోటీల ప్రారంభోత్సవంలో హాకీ ఆంధ్రప్రదేశ్ సంఘం అధ్యక్షులు చాణక్య రాజు, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "జాతీయ క్రీడ అయిన హాకీపై విద్యార్థులు, యువతలో ఆసక్తి పెంచడం కోసం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నాము" అన్నారు.వచ్చే 7వ తేదీన ఎస్పీజీ మైదానంలో జరగనున్న హాకీ శతాబ్ది ఉత్సవాల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. బహుమతులు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, నంద్యాల హాకీ సంఘం ఉపాధ్యక్షులు జెడ్ ఎస్పీ దివాకర్, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి పత్తి రంగనాథ్ పాల్గొన్నారు.గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినులు నాగ శ్వేత, యశస్విని రెడ్డి, కరిష్మా వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. స్పెషల్ జ్యూరీ బహుమతులకు మనస్వి, అర్చన ఎంపికయ్యారు.ఆరవ తేదీ ఆంగ్ల వక్తృత్వ పోటీలు:"హాకీ చరిత్ర – ధ్యాన్ చంద్ జీవితం" అంశంపై ఆంగ్ల వక్తృత్వ పోటీలు రామకృష్ణ డిగ్రీ కళాశాలలో గురువారం (ఆరవ తేదీ) ఉదయం 10 గంటలకు జరగనున్నాయి. ఆసక్తి గల హైస్కూల్ విద్యార్థులు పోటీ సమయంలో నేరుగా హాజరై పాల్గొనవచ్చును.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికగా పురమిత్ర యాప్ కమిషనర్ బి.శేషన్న

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 04:పట్టణ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న మున్సిపల్ సేవలను సులభంగా పొందేందుకు పురమిత్ర మొబైల్ యాప్‌ను వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలు తమ ఇంటి వద్ద నుంచే ఫిర్యాదులు, పన్నుల చెల్లింపులు, నీటి కనెక్షన్లు, వీధిదీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలను పురమిత్ర యాప్ ద్వారా తెలియజేయవచ్చని కమిషనర్ తెలిపారు. ఈ యాప్ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం రూపొందించిన పురమిత్ర యాప్ ద్వారా మున్సిపల్ పరిపాలన మరింత పారదర్శకంగా, వేగంగా మారుతుందని ఆయన తెలిపారు. పట్టణ ప్రజలందరికీ ఈ యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ప్రజా సమస్యలు లేని మోడల్ మున్సిపాలిటీగా నంద్యాల నగరాన్ని తీర్చిదిద్దడమే మున్సిపల్ యంత్రాంగం లక్ష్యమని కమిషనర్ బి.శేషన్న అన్నారు.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190